మన్నెను మెజార్టీతో గెలిపించాలి

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గీతారెడ్డి

నారాయణపేట, మే 2 : ఐదేండ్లు ఎంపీగా ఈ ప్రాంతానికి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఎంపీ మన్నె సతీమణి గీతారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 5, 8 వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ సర్కారులోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా సమస్యలను గాలికొదిలేని చేసిన అభివృద్ధిని వెనక్కి తీసుకెళ్తున్నదని ఆరోపించారు. ప్రజలు మరోసారి మోసపోకుండా కారుగుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్ శిరీష, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీనియర్ నాయకుడు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీని నమ్మితే గోస తప్పదు

- జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య

కొండేడులో నాయకుల ప్రచారం

జడ్చర్ల టౌన్, మే 2 : కాంగ్రెస్, బీజేపీ అబద్ధపు మాటాలను నమ్మి మరోసారి ప్రజలు మోసపోవద్దని, తెలంగాణ ప్రజల గొంతుక అయిన బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. జడ్చర్ల మండలం కొండేడు, చిన్న ఆదిరాల, తుపుడగడ్డ తండాలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలుకు సాధ్యం కాదని, మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని కోరారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, బాదేపల్లి సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ప్రణీల్‌చందర్, ఇంతియాజ్, శంకర్‌నాయక్, గిరియాదవ్, మోహన్‌నాయక్, రవి, జంగయ్య,రాములు, శేఖర్‌రెడ్డి, జంగయ్య, రమేశ్‌జీ, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామరాజ్యం కావాలంటే బీజేపీ గెలవాలి

- పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మాట్లాడుతున్న బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

ఊట్కూర్/మక్తల్, మే 2: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ము రుగు కాల్వలో వేసి నట్లేనని.. రామరాజ్యం కావాలంటే బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. గురువారం ఊట్కూర్, బిజ్వారం, పులిమామిడిలో నిర్వహించిన రోడ్ షోలో ఆమె మాట్లాడారు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు రైతుబంధు, రూ.4వేల ఆసరా పింఛన్, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్షతోపాటు తులంబంగారం హామీలు ఎక్కడ అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం సొంత జిల్లా పాలమూరు కాదని, కల్వకుర్తి కావడంతోనే వంశీచంద్‌రెడ్డికి టికెట్‌ను కట్టబెట్టారని ఆరోపించారు. అబద్ధపు ప్రచారాలతో ఓట్లు అడిగేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకుల ను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, మండల అధ్యక్షుడు రమేశ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్‌కుమార్, ఎంపీటీసీలు హన్మంతు, శివ కిరణ్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్ పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోపణలకే పరిమితం..

మక్తల్ టౌన్ మే 2 : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అభివృద్ధి గురించి చెప్పుకునే అవకాశం లేక కాంగ్రెస్ నాయకులు తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. గురువారం మక్తల్‌లోని ఆజాద్‌నగర్ కూడలిలో నిర్వహించిన రోడ్ షోలో ఆమె పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ధన్వాడ, మే 2 : పేదల సంక్షేమానికి పాటుపడే ఇందిరమ్మ రాజ్యం కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి కోరారు. గురువారం ఆమె మండలంలోని మంత్రోనిపల్లి, కంసాన్‌పల్లి, ధన్వాడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వినయ్‌కుమార్, శివకుమార్, నరహరి, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కోస్గి, మే 2 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా గురువారం పట్టణంలోని 11, 10వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్టేట్ పీసీసీ డెలికేట్‌మెంబర్ విజయ్‌కుమార్, నాయకులు రమేశ్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, నరేందర్, రాజేశ్, శిరీష, రాములు, శ్రీనివాస్, బాలరాజు, ఓంప్రకాశ్, రాజేశ్వర్ ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

వీసీలో పాల్గొన్న కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట టౌన్, మే 2 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. గురువారం న్యూఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్ పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీసీలో కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే 70శాతం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు. సీ-విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను అప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, ఎన్నికలు పా రదర్శకంగా నిర్వహించేందుకు సన్నదంగా ఉన్నామన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. ఈవీఎంల తరలిం పు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

గులాబీ జెండా ఎగురవేయాలి

రుసుంపల్లిలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

గండీడ్, మే 2 : బీఆర్‌ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం మండలంలోని కొండా రెడ్డిపల్లి, వెన్నాచేడ్, రుసుంపల్లి, జక్లపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యానాయక్, అశోక్‌గౌడ్, కేశవులు, శ్రీనివాస్, మాణిక్యం, దశరథ్ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

మక్తల్ టౌన్, మే 2 : అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాగనూరు మండలానికి చెందిన నర్సింహులు అక్రమంగా మద్యం తరలిస్తుండగా మక్తల్ శివారులో పట్టుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీజేపీ నాయకుల ప్రచారం

మాగనూరు, మే 2 : మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. పాలమూరు అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

దామరగిద్ద, మే 2 : మండలంలోని కానుకుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు చెన్నారం వెంకటప్ప అధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీలో ఉచిత శిక్షణ ఉంటుందని, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఉదయం 7 గంటలకే పాఠశాల క్రీడా ప్రాంగణానికి రావాలని తెలిపారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

మాగనూరు, మే 2 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి సౌభాగ్యలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.

ఎన్టీఆర్ కళాశాలకు ప్రశంస

ప్రశంసపత్రం అందజేస్తున్న
పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, మే 2 : ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మేధో హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా పేటెంట్ డిజైన్లు ట్రేడ్‌మార్క్‌పై సమాజంలో చైత న్యం తీసుకురావడానికి మహబూబ్‌నగర్ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల కృషికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసాపత్రం లభించింది. గురువారం పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ నుంచి కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అందుకున్నారు.

విధులను నిర్లక్ష్యం చేయొద్దు

- ఎలక్షన్ డిప్యూటీ కమిషనర్ నితేష్‌వ్యాస్

మాట్లాడుతున్న ఎన్నికల అధికారి రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 2 : లోకసభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఓటరు స్లిప్పులు వందశాతం పంపిణీ చేయాలని ఎలక్షన్ డిప్యూటీ కమిషనర్ నితేష్‌వ్యాస్ స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీ నుంచి ఆయన వీడియో కన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు షేవం గ్యాచో భూటియా, వ్యయ పరిశీలకుడు వరుణ్ రంగస్వామితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలక్షన్ డిప్యూటీ కమిషనర్ మా ట్లాడుతూ పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా రిటర్నింగ్ అధికారి రవినాయక్ మాట్లాడుతూ ఈనెల 13న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6వరకు పోలింగ్ ఉంటుందన్నారు.

మన్నెకు మద్దతుగా ప్రచారం..

నవాబ్‌పేటలో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

రాజాపూర్ మండలంలో బీఆర్‌ఎస్ ప్రచారం

నవాబ్‌పేట/రాజాపూర్, మే 2 : బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు స్థానికేతరులని, వారిని గెలిపిస్తే మళ్లీ మనకు కనిపించరని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు శ్రీను, మండల కోఆప్షన్ సభ్యుడు తాహేర్, నాయకులు అంజయ్య, ప్రకాశ్, నరేశ్, నర్సిములు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మర ప్రచారం..

పేదల సంక్షమానికి కేసీఆర్ సర్కారు ఎంతో పాటుపడిందని, ఎంపీ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్‌ఎస్ రాజాపూర్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెం కటేశ్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా అగ్రహారం, పోట్లపల్లి, పలుగు గుట్టతండా, కొర్రతండా, బీబీనగర్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వాహించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, రమేశ్‌నాయక్, శ్రీనివాస్, యాదగిరి, విజయ్, ఫయాజ్, నర్సింహులు, లింగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోసకారి కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, మే 2 : నిలువునా మోసం చేసిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మితే నట్టేట ముంచడం ఖాయమని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం చిట్టెం నివాస గృహంలో మక్తల్ మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల పాలనలో హామీలు తప్పా కాంగ్రెస్ ప్రజలకు చేసిందేం లేదని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలంటూ కేవలం ఒక్క గ్యారెంటీకే పరిమితమై మరోసారి ఎంపీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. పదేండ్లలో కేసీఆర్ సర్కారులో చేసిన అభివృద్ధిని, కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువు అని చేతగాని పాలనతో మరోసారి తేటతెల్లం చేశారని చెప్పారు. బస్సులను కుదించి ప్రయాణికులను ఇబ్బందుల పాలుచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వైఫల్యాలను బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు చిన్న హన్మంతు, నాయకులు శంకర్, మహమూద్, ఈశ్వర్‌యాదవ్, సోంభుపాల్‌గౌడ్, రాజన్న, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధురాలి మృతి

జడ్చర్ల టౌన్, మే 2 : మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటకు చెందిన నాగమ్మ(75) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందింది. జడ్చర్ల ఎస్సై చంద్రమోహన్ కథనంప్రకారం.. కావేరమ్మపేటకు చెందిన నాగమ్మ ఈనెల 1వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆమె కోసం కుటుంబసభ్యులు గాలిస్తున్న క్రమంలో గురువారం నల్లచెరువులో మృతదేహం లభ్యమైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. కుమారుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

నారాయణపేట రూరల్, మే 2 : మండలంలోని జాజాపూర్‌లో గురువారం సాయంత్రం వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరాన్ని ఎస్‌వో శ్రీనివాస్, పెదిరిపాడు జీహెచ్‌ఎం బాలకిష్టప్ప, డీఎస్‌వో భానుప్రకాశ్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎస్‌వో మాట్లాడుతూ నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ శిక్ష ణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఈటీలు సాయినాథ్, అనంతసేన, రాజశేఖర్, కోచ్ రమేశ్, సీనియర్ క్రీడాకారులు రామకృష్ణారెడ్డి, సురేశ్‌రెడ్డి, వెంకటప్ప, కనకప్ప, సుదర్శన్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

పాలమూరు, మే 2:ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రెడ్ రిబ్బన్ క్లబ్‌ను స్థాపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్మిక చట్టాలు నిర్వీర్యం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 2 : బీజేపీ పాలనలో కార్మిక చట్టాలకు సమాధి కట్టారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేశ్ ధ్వజమెత్తారు. మే డే వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు.

గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

కొత్తమొల్గరలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భూత్పూర్, మే 2: మండలంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తమొల్గరలో ప్రచారం నిర్వహించారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని, కరెంట్ కోతలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు కారుగుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, నర్సింహగౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మి ఆగం కావొద్దు

దేవరకద్రలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

దేవరకద్ర, మే 2: అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, మాజీ మూడ డైరెక్టర్ కర్ణం రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం ప్రారంభించారు. గడపగడపకూ కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం

తిమ్మాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మూసాపేట, మే 2: అడ్డాకుల, మూసాపేటతోపాటు, ఆయాగ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు గురువారం కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్తూ కాంగ్రె స్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మీకు ఎన్ని అందుతున్నాయని, వాటితో మీకుజరిగిన లబ్ధి ఏంటి అని ఆరాతీశారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. మరోసారి నమ్మి ఓట్లు వేసి మోసపోవద్దని చెప్పారు. కేసీఆర్ పాలనలో ప్రతి ఊరి చెరువు, వాగులకు కాల్వల ద్వారా కృష్ణా జలాలు వస్తే ఇప్పుడు ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. కారు గుర్తుకు ఓటు వేసి నిత్యం ప్రజల మధ్య ఉండే గులాబీ నాయకుడిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

'రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి'

మూసాపేట, మే 2: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందిన చిన్నసాయిలు కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మూసాపేట జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వేములలో మృతి చెందిన చిన్నసాయిలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT JUDGE RANGAREDDY DISTRICT AT L.B. NAGAR
I.A. No. 1136 of 2022
in
O.S. No. 1594 OF 2022

Between:-
Mrs. Keesari Vijaya ...Petitioner/Plaintiff
AND
Aiynala Srinivas Reddy and others ...Respondents/Defendants

R3. R. Karuna W/o. R. Radha Krishna, Aged about: 46 years, Occ: House Wife, R/o. H.No.3-13, Nandigama Village, Kottur Mandal, MahaboobNagar District, Telangana Sate.

NOTICE

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above said Petition in the above said Suit and you were arrayed as Respondent No.3 in the above said IA and that the said IA along with Suit is posted on 28.06.2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 28-06-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
Hyderabad
Sd/- **M/s. Suresh Shiv Sagar,**
Advocate, (Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad.)

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT L.B. NAGAR
O.S. No. 1594 OF 2022

Between:-
Mrs. Keesari Vijaya ...Plaintiff
AND
Aiynala Srinivas Reddy and others ...Defendants

D3. R. Karuna W/o. R. Radha Krishna, Aged about: 46 years, Occ: House Wife, R/o. H.No.3-13, Nandigama Village, Kottur Mandal, MahaboobNagar District, Telangana Sate.

NOTICE

Please take notice that the above named Plaintiff has filed the above said Suit and you were arrayed as Defendants No.3 in the above said Suit and that the said Suit is posted on 28.06.2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 28-06-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
Hyderabad
Sd/- **M/s. Suresh Shiv Sagar,**
Advocate, (Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad.)

బహిరంగ ప్రకటన

తేది: 27-04-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, ఎం. రమేష్ తండ్రి ఎం. నర్సప్ప, నివాసం: మహబూబ్‌నగర్ టౌన్ గారు, అతని ఆస్తి అనగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఎనుగొండ వద్ద గల 150.00 చ॥గజాల విస్తీర్ణపు, సర్వేనెం. 135లోని ప్లాట్ నం. 64లో అసంపూర్తి ఇల్లుకు సంబంధించిన అతని ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్ నం.లు 12510/2019 మరియు 18923/2019 (GPA & GPA యొక్క రద్దు) గలవి పోయినవి, అతను మహబూబ్‌నగర్ టౌన్ నుండి ఎనుగొండకు అతని మోటార్ సైకిల్‌పై వెళ్ళుచుండగా పైన తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి, సదరు డీడ్‌లు ఎవరికైనా దొరికినచో లేదా ఏవైనా అభ్యంతరాలు, హక్కులు లేదా క్లెయిమ్‌లు పొంది ఉన్నా గానీ, వారు (7) రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించవలెను, పైన సదరు ఎం. రమేష్ గారు లోన్ నిమిత్తం బ్యాంక్‌ను సంప్రదించారు. ఎట్టి క్లెయిమ్‌లు అందని పక్షంలో సదరు ఆస్తులపై ఎటువంటి అభ్యంతరాలు, హక్కులు లేదా క్లెయిమ్‌లు లేవని భావిస్తూ, బ్యాంక్ వారు వారి యొక్క నిబంధనల ప్రకారం పైన తెలిపిన వ్యక్తికి లోన్ మంజూరు చేయుటకు ముందుకు సాగుతారు, సదరు డీడ్‌లు వాస్తవంగా పోయినవి, తదనుగుణంగా తదుపరి ఎట్టి క్లెయిమ్‌లు/హక్కులు స్వీకరించబడవు.

రాజమూరి వెంకట రామారెడ్డి, న్యాయవాది
ఇం.నెం. 7-4-14 & 7-4-14/A, గెలాక్సీ హైస్కూల్ ఎదురు లేన్, వెంకటేశ్వర కాలనీ, మహబూబ్‌నగర్, సెల్: 9963887711

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th september,2018 of Hon'ble Supreme Court in WP (Civil) No, 536 of 2011 (Public interest Foundation &Ors. Vs. Union of India &Anr)

Name and Address of Candidate :**MANNE SRINIVAS REDDY, H.NO. 2-89, GURUKUNTA (V),NAWABPET (M), MAHABUBNAGAR DIST. TELANGANA –509340**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **HOUSE OF THE PEOPLE (LOKSABHA), 2024**

Name of Constituency : **11–MAHABUBNAGAR PARLIAMENTARY CONSTITUENCY**

I MANNE SRINIVAS REDDY a Candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents:

SL. No	FIR No.with name and address of Police Station	Case No. With name of the Court	Section of concerned acts/ Codes involved (give no.of the section,e.g section of IPC etc)	Brief description of offence	Whether charged have been farmed (mention Yes or No)	If answer against(e) above is yes, then give, the date on which charges were ramed	Whether any appeal/application for revision has been filed against the proceedings (Mention Yes or No)
1	2	3	4	5	6	7	8
01	NIL	NIL	NIL	NIL	NO	NIL	NO

MANNE SRINIVAS REDDY
Contesting Candidate for
11-Mahabubnagar Parliamentary Constituency

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899

NT-311840-AII

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794